క్లుప్తంగా

సీఎం దిష్టిబొమ్మ దహనం



సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నర్సాపూర్: టీఎస్‌పీఎస్ పేపర్, గ్రూప్ వన్ లీకేజీ దోషులను శిక్షించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏబీవీపీ నగర కార్యదర్శి అక్షయ్‌గౌడ్, ఏబీవీపీ విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్ లేకుండా బ్రేక్‌ఫాస్ట్ అంటే ఎలా?

సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

మెదక్ కలెక్టరేట్: ఎలాంటి అదనపు బడ్జెట్ కేటాయించకుండా విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పెట్టాలని ప్రభుత్వం ఆదేశించడం కార్మికులపై భారం మోపడమేనని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పేర్కొన్నారు. గురువారం కేవల్ కిషన్ భవన్‌లో ఆమె మాట్లాడుతూ నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభం కానున్న బ్రేక్‌ఫాస్ట్‌కు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలు, మెనూ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.

8న మార్షల్ ఆర్ట్స్ ఎంపికలు

నర్సాపూర్ రూరల్: స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో భాగంగా ఈనెల 8న ఉషూ మార్షల్ ఆర్ట్స్ పోటీల కోసం అండర్ 17 విద్యార్థుల ఎంపిక ఉంటుందని స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేశ్ గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 8న ఉదయం 9 నుంచి నర్సాపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆధార్ కార్డు, బోనాఫైడ్‌తో పీఈటీ పూర్ణచందర్(9440080370)ను సంప్రదించాలని తెలిపారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

రేగోడ్(మెదక్): రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అందోల్ నియోజకవర్గంలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌పాటిల్ తెలిపారు. మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో గురువారం ఆరు గ్యారంటీ పథకాల వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈశ్వరప్ప, సీనియర్ నాయకుడు వెంకట్రావ్, యూత్ నాయకుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ర్యాలీ

నర్సాపూర్ రూరల్: అంగన్‌వాడీలు చలో హైదరాబాద్‌తో దిగివచ్చిన ప్రభుత్వం ప్రకటించిన హామీలతో గురువారం నర్సాపూర్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా, అంగన్‌వాడీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి నర్సమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లేశం, కడారి నాగరాజు, అంగన్‌వాడీ నాయకురాలు సుమిత్ర, విజయ, సువర్ణ, ధనలక్ష్మి, శ్యామల, నాగరాణి, స్వర్ణలత పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

శివ్వంపేట(నర్సాపూర్): పేద ప్రజల కోసం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి అన్నారు. మండలంలోని గోమారం గ్రామంలో మేడ్చల్‌కు చెందిన ఆక్సివిజన్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు స్వాతి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సిబ్బంది సౌజన్య, సాయి ఉన్నారు.

భూములపై విచారణ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ భూములపై నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు గురువారం విచారణ చేశారు. మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన సర్వేనంబర్ 284లో 48 మంది రైతులకు సంబంధించి 75 ఎకరాల పట్టా భూమిని ధరణిలో కొత్త పాస్ పుస్తకాల్లో అసైన్డ్ భూమిగా వచ్చింది. దీంతో రైతులు వెంకన్న, నర్సింలు, హత్యనాయక్, చంద్రు, హీర్యా, దుర్గయ్య, ఇస్మాల్ తదితరులు పట్టాభూమిగా మార్చాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి రైతుల పట్టాపాస్ పుస్తకాలతో పాటు రెవెన్యూ రికార్డులను పరిశీలించి రైతులను విచారించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శ్రీహరి, మహ్మద్‌నగర్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడి రాజీనామా

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి మద్దతుగా చిన్నశంకరంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి వెంకట్‌గౌడ్ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకుడు చులకనగా మాట్లాడడం బాధ కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆత్మగౌరవం చంపుకుని ఉండలేమన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గవ్వలపల్లి తండా బీటీరోడ్డు, జంగరాయి తండాలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ, చందాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లోని సమస్యలు, తెలంగాణ ప్రజలు బాధలు తెలిసిన సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికే రామాయంపేట, నిజాంపేట మండలంలోని గ్రామాలకు సాగునీరు వస్తుందన్నారు. చిన్నశంకరంపేటకు కూడా త్వరలోనే కాళేశ్వరం నీరు వస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ నాయకుల గులామ్‌లని, ఇక్కడ వారు ఏం చేయాలన్నా.. ఢిల్లీ నుంచి సీల్డ్ కవర్ రావాల్సిందేనన్నారు. 11 ఏళ్లుగా ఇక్కడి ప్రజలను వదిలివెళ్లిన లీడర్లు మళ్లీ ఎలా ప్రజలను ఓట్లు అడుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో గవ్వలపల్లి తండా, జంగరాయి తండా, చందాపూర్ సర్పంచ్‌లు గోపాల్‌నాయక్, రమేశ్, రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ కిష్టాగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, ఎంపీటీసీ యాదగిరి, కుమార్‌గౌడ్, బండారు స్వామి తదితరులు పాల్గొన్నారు.



చందాపూర్‌లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

బతుకమ్మ చీరల పంపిణీ

తూప్రాన్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 911 గృహలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు, 14 గ్రామ పంచాయతీలకు క్రీడా సామగ్రిని ప్రజాప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, ఆర్డీఓ జయచంద్రరెడ్డి, ఎంపీపీ స్వప్న, ఎంపీడీఓ అరుంధతి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామాయపంపేట(మెదక్): మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ గురువారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు, అధికారులు, రిసోర్స్ పర్సన్లు, తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేసిన వారిలో ఎంపీపీ వినోదరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, ఎంపీఓ రమేశ్, కార్యదర్శి కృష్ణ, ఉప సర్పంచ్ హన్మంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలో చీరలు పంపిణీ చేసిన వారిలో ఎంపీపీ మంజుల, సర్పంచ్ వీరారెడ్డి, సంగాయిపేటలో సర్పంచ్ మానస, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో చీరలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన వారిలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి ఎంపీఓ విఘ్నేశ్వర్, భూపాల్‌రెడ్డి, మల్లేశం, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



రామాయంపేటలో చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు



తూప్రాన్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి



వెల్దుర్తి(తూప్రాన్): యూత్ సభ్యులకు క్రీడా వస్తువులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు అందజేత

తూప్రాన్: సీఎం కేసీఆర్ పేదలకు సొంతింటి కల ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నెరవేర్చారని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను ఆర్డీఓ జయచంద్రరెడ్డితో కలిసి అందజేశారు. ఇంటి నిర్మాణం కోసం ఖాళీ స్థలం ఉన్న ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నాయకులను అత్యాధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి కమిషనర్ మోహన్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధిలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లను అందిస్తున్న చైర్మన్ రవీందర్‌గౌడ్, ఆర్డీఓ జయచంద్రరెడ్డి, నాయకులు

నేడు అల్పాహార పథకం ప్రారంభం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అల్పాహార పథకం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తెలిపారు. అలాగే గూడూర్ గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు హాజరుకావాలన్నారు.

యూనియన్‌కు స్థలం కేటాయించండి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సభ్యులు

మెదక్ కలెక్టరేట్: తమ యూనియన్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ పట్టణంలోని టూ వీలర్స్ అసోసియేషన్ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితోపాటు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా అసోసియేషన్‌లో జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు బాలరాజు, జిల్లా అధ్యక్షుడు సుబేదార్ బాలకృష్ణ రవి, లక్ష్మణ్, సందీప్, రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో ఆయిల్‌పాం సాగుపై గురువారం మండల వ్యవసాయ అధికారి యాదగిరి రైతులకు అవగాహన కల్పించారు. ఈ పంట సాగుచేసే రైతులకు సబ్సిడీ వస్తుందని, రైతు కొంతమేర తన వాటా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అంతేగాకుండా ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీపై డ్రిప్ మంజూరు చేయడం జరుగుతుందని, రైతులు ఈదిశగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. . ఆసక్తిగల రైతులు రెండు పాస్‌పోర్టు ఫొటోలు, ఆధార్, పట్టా పాస్‌బుక్‌లతో వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

హవేళిఘనాపూర్(మెదక్): ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మెదక్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ప్రతీ నెలా 1న చెల్లించాలని, 36 నెలల వేతన బకాయిలను చెల్లించాలని, మూడు నెలల డీఏను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, యాదగిరి, మధుసూధన్‌రెడ్డి, హీరాలాల్, రాజయ్య, నివాస్‌రెడ్డి, ఆగరాజు, మేశ్, ఫణీంద్ర, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

తూప్రాన్: రక్తదానం వల్ల మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని సీఐ శ్రీధర్ అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి నాంపల్లి బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ, ఎస్‌ఐ శివానందం కలిసి ప్రారంభించారు. వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్‌రావు, ప్రవీణ్, సతీశ్‌కుమార్ పట్నాయక్, నీలేశ్, చరణ్ కుమార్, ఈశ్వర్‌రావు, జీవన్ కుమార్, ఫౌండేషన్ ఇన్‌చార్జి శ్రీనివాస్, టోల్ ప్లాజా మేనేజర్ పూజారి, ఏరియా హాస్పిటల్ నాంపల్లి డాక్టర్ శ్రీలత, బ్లడ్ బ్యాంకు సూపర్‌వైజర్ రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంను ప్రారంభిస్తున్న సీఐ శ్రీధర్, ఫౌండేషన్ సిబ్బంది

కష్టాల కోర్చి.. సర్కార్ కొలువు కొట్టి



శ్రీకాంత్, చందంపేట



సాయికిరణ్, సంగాయిపల్లి



రవితేజ, శేరిపల్లి



మల్లేశం, దనూర



రేగోడ్(మెదక్): ఆదిత్యగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం



ఆదిత్యగౌడ్



దేవీబాయి



పిస్కె స్వప్నరాణి, కాడిపల్లి



సంది అనీల్, భుజిరంపేట

కొల్చారం(నర్సాపూర్): పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో యువకులు, మహిళలు తమ సత్తా చాటారు. మండలంలోని సంగాయిపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువతులు పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగాన్ని సాధించి తమ సత్తాను చాటారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర గ్రామానికి చెందిన లాడే మాణెమ్మ బేతయ్యల కుమారుడు మల్లేశం కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట గ్రామానికి చెందిన బాల్‌రాజ్‌గౌడ్ కుమారుడు శ్రీకాంత్‌గౌడ్, సంగాయిపల్లి గ్రామానికి చెందిన ఐరేణి సాయికిరణ్‌గౌడ్, శేరిపల్లి గ్రామానికి చెందిన చాకలి రవి తేజా, చాకలి మానస కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు తమ సత్తా చాటారు. వెల్దుర్తి పట్టణంలోని ఓ కుటుంబంలో అన్నదమ్ములు కానిస్టేబుల్‌గా ఎన్నికయ్యారు. ఫలితాల్లో వెల్దుర్తి పట్టణానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన జెగ్గ నవీన్‌గౌడ్, మధుగౌడ్‌లు ఎక్సైజ్, సివిల్ కానిస్టేబుల్స్‌గా, తన్నీరు విష్ణు బెటాలియన్ కానిస్టేబుల్‌గా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉప్పులింగాపూర్‌కు చెందిన మహ్మద్ ఇసుఫొద్దిన్, మంగళపర్తికి చెందిన శంకర్, మాసాయిపేటకు చెందిన చరణ్, బొమ్మారంకు చెందిన అనిల్‌లు వివిధ కేటగిరీల్లో కానిస్టేబుళ్లుగా ఎంపిక అయ్యారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రానికి చెందిన ఆదిత్యగౌడ్ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఆర్.ఇటిక్యాల గ్రామానికి చెందిన జయరాం, బ్రహ్మచారిలు ఏఆర్ కానిస్టేబుల్, పోచారం గ్రామానికి చెందిన సమరసింహారెడ్డి సివిల్ కానిస్టేబుల్, టి.లింగంపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి టీఎస్‌ఎస్‌పీ కానిస్టేబుల్, తాటిపల్లి గ్రామానికి చెందిన బీరప్ప ఏఆర్ కానిస్టేబుల్, సిందోల్ గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. పట్టీపాలం తండాకు చెందిన దేవీబాయి ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో బీఎస్‌ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తోంది. పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన యువకులను స్థానికులు, జర్నలిస్టులు సన్మానించారు.



మనోహరాబాద్‌లో యువకులను సన్మానిస్తున్న గ్రంథాలయ సభ్యులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చండూర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు దయ్యాల భానుప్రసాద్ (సివిల్), అక్కమొల్ల అఖిల్(సివిల్), అక్కమొల్ల నిఖిల్(ఏఆర్), సంద్రు బాలకృష్ణ (టీఎస్ఎస్‌పీ), కుమ్మరి బాలకృష్ణ(టీఎస్ఎస్‌పీ), సోమక్కపేట్ గ్రామానికి చెందిన బెస్త చిరంజీవి (ఎక్సైజ్), రాదగోని సందీప్‌గౌడ్ (సివిల్), జగ్గంపేట గ్రామానికి చెందిన నదరి రాకేష్ (సివిల్) మొత్తంగా 8 మంది యువకులు వివిధ కేటగిరిల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలానికి చెందిన ఇద్దరు యువకులు ప్రసాద్, సురేశ్ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎన్నికయ్యారు. వీరిని ప్రజాప్రతినిధులు వేర్వేరుగా సన్మానించారు.

గ్రామంలో తొలి మహిళ



రోజా

పాపన్నపేట(మెదక్): సర్కారు కొలువే లక్ష్యంగా రేయింబవళ్లు కష్టపడింది. మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన రోజా. తండ్రి యేసయ్య, తల్లి లక్ష్మి, ఇద్దరు చెల్లెళ్లు పూజ, తేజ. మూడేళ్ల క్రితం తండ్రి అనారోగ్యంతో కన్నుమూయడంతో కుటుంబభారం రోజాపై పడింది. ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూ చెల్లి పూజకు పెళ్లి చేసింది. కష్టపడి చదివి కానిస్టేబుల్ కొలువు సాధించి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన తొలి మహిళగా నిలిచింది.

భర్త ప్రోత్సాహంతో..



భర్తతో రమేశ్‌తో దుర్గమణి

శేరిపల్లి దుర్గామణి స్వగ్రామం సంగాయిపేట ఇటీవల వివాహమైంది. డిగ్రీతో పాటు డీఎడ్ చేసిన దుర్గమణి ఇటీవలే టెట్ కూడా రాసింది. భర్త రమేశ్‌కి వ్యవసాయ పనుల్లో సహకరిస్తూనే పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి శిక్షణ తీసుకున్న దుర్గమణి పరీక్షల్లో సత్తా చాటి ఉద్యోగాన్ని సాధించింది. తన భర్త ప్రోత్సాహంతో ఉద్యోగాన్ని సాధించానని దుర్గమణి గర్వంగా చెప్పింది.

మేనమామ స్ఫూర్తితో..



పెద్ది కృష్ణవేణి

సంగాయిపేట గ్రామానికి చెందిన మల్లేశం – రాములమ్మ కూతురు కృష్ణవేణి. వీరిది వ్యవసాయ కుటుంబం. సంగారెడ్డిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మేనమామ స్ఫూర్తితో అక్కడే శిక్షణ తీసుకున్న కృష్ణవేణి అన్ని పరీక్షలను పూర్తిచేసి నేడు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది.

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లికి చెందిన పిస్కె స్వప్నరాణి, భుజిరంపేటకు చెందిన సంది అనీల్, ముట్రాజ్‌పల్లి తండాకు చెందిన కాట్రోత్ అనీల్, ఆంజనేయులు, తునికికి చెందిన హన్మంత్‌గౌడ్, రాజిపేట జాజితండాకు చెందిన సుధాకర్, పీర్యతండాకు చెందిన కైలాష్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారు.

సంక్షిప్త వార్తలు

◆ **తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు**

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తనవంతు కృషి చేస్తానని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో తన సొంత డబ్బులతో బోరుబావి తవ్వకం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల రైతు సమితి అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సర్పంచ్ దుర్గేశ్, ఎంపీటీసీ ఇందిరా, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

◆ **కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల శాఖ అధ్యక్షుడిగా రాజేశ్వర్**

పాపన్నపేట(మెదక్): మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా గజవాడ రాజేశ్వర్ ఎన్నికయ్యారు. గురువారం పాపన్నపేటలో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠల్, కోశాధికారిగా నాయికోటి సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ హాజరయ్యారు.

◆ **మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

వెల్దుర్తి(తూప్రాన్): మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేస్తుందని మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గ్రామ శివారులోని రాముప్ప చెరువులో గురువారం మత్స్యశాఖ సిబ్బందితో కలిసి సుమారు 2లక్షల చేప పిల్లలు వదిలారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

◆ **బీటీరోడ్డు పనులు ప్రారంభం**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని లింగారెడ్డిపేట్‌లో 'గడా' ప్రత్యేక నిధులు రూ. 40 లక్షల విలువైన బీటీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ సుగుణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నవనీత, నాయకులు తదితరులున్నారు.

◆ **కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం**

రామాయంపేట(మెదక్): ప్రస్తుత పరిస్థితుల్లో తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు తార్యానాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన రామాయంపేటలో మాట్లాడారు. మెదక్ నుంచి పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థి తరఫున ప్రచారం చేసి గెలిపిస్తామన్నారు.

◆ **రాజీనామా**

పాపన్నపేట(మెదక్): బీఆర్‌ఎస్ మండల మైనార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బాబర్ పటేల్ ప్రకటించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

◆ **ఎస్‌ఏ–1 పరీక్షల పరిశీలన**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న ఎస్‌ఏ –1 పరీక్షలను ఎఫ్ఎల్ఎస్ మండల నోడల్ అధికారి విజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం మారుతి తదితరులున్నారు.

◆ **డిమాండ్లు పరిష్కరించాలని సీఎంకు పోస్టుకార్డులు**

మెదక్ కలెక్టరేట్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డుల ద్వారా రాసి పంపించారు. డిమాండ్ల సాధన కోసం మెదక్ కలెక్టరేట్ వద్ద ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తమ శాంతియుత సమ్మె కొనసాగిస్తున్నారు. మెదక్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ముఖ్య సలహాదారు లక్ష్మణ్, శ్రీనివాస్, రామస్వామి, రవీందర్, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

◆ **పదోన్నతులు లేకుండా బదిలీలు చేపట్టొద్దు**

చేగుంట(తూప్రాన్): పదోన్నతులు లేకుండా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టొద్దని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. చేగుంట ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పదోన్నతులు చేసిన తర్వాత ఉపాధ్యాయ బదిలీలు చేస్తేనే ఉపయోగం ఉంటుందని తెలిపారు. పాఠశాలలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు విద్యా వాలంటీర్లను వెంటనే నియమించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎం నీరజ, తపస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్ ఉపాధ్యాయులు రాథోడ్, రాజేశ్వర్, సుమతి, సుధాకర్‌రెడ్డి, రాధ, సరస్వతి, వాసవి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

◆ **క్రీడలతో మానసికోల్లాసం**

చిలప్‌చెడ్(నర్సాపూర్): యువకులు క్రీడలు ఆడడంతోనే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని సర్పంచ్ స్వరూపవిఠల్ అన్నారు. గురువారం ఆమె మండలంలోని గౌతాపూర్ గ్రామ యువకులకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన క్రీడల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గ, నాయకుడు నర్సింహారెడ్డి, యువకులు పాల్గొన్నారు.